మా కాలేజీ

అన్ని కాలేజీల్లాగే మా కాలేజీను. అన్ని కాలేజీలకి మల్లేనే మా కాలేజీకి రూల్సున్నా, రెగ్యులేషన్లూ ఉన్నాయి. మిగతా కాలేజీల్లో పరీక్ష తప్పే వాళ్ళుంటారు. కాని మా కాలేజీలో ప్రతి వాళ్ళు కృతార్థులవుతారు. దాంట్లో రహస్యం ఉంది. చెప్పాడ్డూ! మిగతా కాలేజీల వాళ్ళకి మల్లే అందర్నీ జేర్చుకోక అన్ని విధాల నూటికి నుప్పదిరైనొచ్చిన వాళ్ళని జేర్చుకుంటాము. రూల్సు, రెగ్యులేషనులూ అంటే గుర్తొచ్చింది; అన్ని కాలేజీలకు వేసంగి సెలవలు, దసరా సెలవలు అంటూ ఏవో ఉంటాయి. కాని మా కాలేజీకి అన్ని రోజులూ పనే లెక్క దీస్తే. లేదూ అన్ని రోజులూ సెలవే. మిగతా కాలేజీలకు కొన్ని గంటల్లోనే పని. కాని మరి మా కాలేజీకి ఇరువదినాల్లు గంటలూ పనే. మాకు తోచిన గంట పనుంటుంది, లేదంటే లేదు. అన్ని కాలేజీలలోను స్టూడెంట్సు ఒక గదిలో జేరి హాజరు వేయించుకుంటారు కాని మా ప్రత్యేకతేమిటంటే, మా ప్రొఫెసర్సే కుర్రాళ్ళ యింటికి వెళ్ళి...యింటి దగ్గర కాకపోతే రోడ్డుమీదైనా, పార్టుల్లో నైనా కనబడితే అటెండెన్సు మార్కు చేస్తారు.

ఒకసారి మా రిజిస్టరులో పేరెక్కించం టే దాంట్లోంచి కొట్టి వేయడం చాలా కష్టమైన పని. అన్ని కాలేజీల్లోకి మల్లేనే మా దాంట్లో కూడా రెగ్యులర్ అటెన్డెన్సు కొట్టేవాళ్ళు, లేటుకమర్సు ఉంటారు. లార్డ్సుకి మల్లే వీ మూడు రోజులకో ఒకసారి వచ్చి పోయే రకాలున్నారు.

పగ్గుణ

మిగతా కాలేజీల్లో అల్లాంటి విద్యార్థుల పేరు కొట్టేసి ఫైను చెల్లిస్తే నే గాని మళ్ళీ పేరు వెయ్యరు. కానీమా దాంట్లో పేరుకొట్టి వెయ్యడమే జరగదు. అధవా జరిగినా ఫైను చెల్లించేది మా ప్రొపసర్సే. అది ధనరూపంలో కాదు. తీక్షణదృక్కులరూపంలో. అన్నిట్లోను ఆల్ఫా బెటికల్ ఆర్డరును బట్టి నోల్ నంబర్సు యిస్తారు. కాని మేం నిమ్నక్షి పాతులం కన్క అందాన్ని బట్టి పేర్లు వ్రాస్తాం. ఇంకో విషయం మిగతా రిజిస్టర్లలోవలె మాదాంట్లో ఒకేరకమైన సిరాలోగాని, ఒక రకమైన అమ్చులో ఉండవు. కొన్ని 'స్కాల్ షైపు,' కొన్ని 'బోల్డుషైపు,' కొన్ని రంగు సిరాల్లోను వ్రాయబడి ఉంటాయి. ఒకేపేరు నాల్గయిదు రంగుల సిరాలతో తిర్పి దిద్ది ఉంటుంది. అన్ని రంగుల్లో వ్రాయబడినవి ముందుగా వ్రాయబడతాయి. వాటినిగురించి స్పెషల్ కేర్ తీసుకోవలసిన ఘటాలవి. ఇతర కాలేజీల్లో ప్రతీ ప్రొఫెసర్‌కి అభిమాన శిష్యులున్నట్లు, వీరిది ముఖ్యతరగతి. బోల్డుషైపులో వాళ్ళ అటెండెన్సు మరీ అంత ఇర్రెగ్యులర్‌గా ఉండదు. స్కాల్ షైపు వాళ్ళది ఏదో ఒక మాదిరిగా ఉన్నా ఎప్పుడో ఒక సారైనా ప్రెజంటు వేయించుకుంటారు.

ఇంకో గొప్ప విషయం. మాకేం అప్లికేషన్లు లేవు. ఎడ్మిషన్ ఫీజులేదు. తండ్రి పేరు, కులం యీ వివరాలేం అక్కర్లేదు. పేరైనా వ్రాసినా వ్రాయకపోయినా ఇబ్బంది లేదు. కాని మా రిజిస్టరులో మట్టుకు ఏదో ఒక్క చక్కటి పేరులో వ్రాస్తాం. మిగతా కాలేజీల్లో అటెండెన్సు పిలవడం, వచ్చాసార్, హాజర్ సర్, ప్రెజంట్‌సర్ అన్న సమాధానాలతో సంబంధం లేకుండా క్రొత్త పంథాలుమావి. అల్లా కళ్లతో చూపడం ప్రెజంటు వెయ్యడం జరుగుతుంది.

మా కాలేజీలో చదువై పోవడం అవ్యక్తి ఆ ఊరు పదలి వెళ్ళిపోతేనే గాని జరగదు. మా సిండికేట్‌లోని మెంబర్లంతా ఆవ్యక్తి వెళ్ళిపోయేటప్పుడు 'కాండక్టు' (Conduct) సర్టిఫికేట్ యిస్తారు. కాని ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేటే ఒకసారి యిస్తారు, అది వివాహ సందర్భంలో. ఆతర్వాతైనా పూర్వ విద్యార్థి (Old student) అన్న అభిమానం చంపుకోకుండా వాళ్ళు వచ్చి నపుడు కుశల ప్రశ్నలు వేసి, వాళ్ళున్నన్ని రోజులూ అటెండెన్సు వేస్తూ ఉంటారు.

మా దాంట్లో స్టూడెంట్సంతా 'ఫెయిర్ సెక్సు' 'ది కాలేజీ రివోవెన్సు, ఎడ్మిషన్సు విల్ కమ్మెన్స్' అని ఏ పేపర్లోను 'ఎడ్వర్‌టైజు' ఉండదు. అదంతా మా 'డెసిషన్' బట్టి ఉంటుంది. మా కాలేజీ పేరు 'ది కాలేజ్ ఆఫ్ ఏవిజల్స్.' ★

(17-వ పేజీ తరువాయి)

న్నంగుకు నా అర్ధాంగి మలమలామాడి కలసివచ్చింది...పస్తులుండవలసి వచ్చింది. దాంతో అన్ని మాకు ఏకాదశులే—బక్క ఏకాదశి పుపవాసానికే స్వర్గం దొరికే ఈ రోజుల్లో ఇన్ని ఏకాదశుల పుణ్యంచేసిన మాకు ఎక్కడ చోటివ్వాలో తెలియక స్వర్గాధిపతి 'Situation' కోసం ప్రపంచ పత్రికలలో 'Wanted' కాలమ్సులో ప్రచురించారు ... నాబోటి వాళ్ళందరికి ఆ స్వర్గంలో సీట్లున్నాయి...కాని వాటి కోసం ఏవిధమైన ఆదుర్దా పడవలసినది లేదు. ఎందుచేతనంటారా ... సీనియారిటీ ప్రకారం వాళ్ళే Select చేసుకుంటారు.

ఈ స్వతంత్రజీవితంలో అంగాలనుండి స్వతంత్రమై పట్టుపగ్గాలు లేకుండా పోతున్నాయి.

కాబట్టి మళ్ళీ మనవిచేసుకుంటున్నాను వయసుంచి నా నోటిమాటలు వినవద్దు... వినద్దు...దూరంగాపొండి. అరుగో పోలీసులు ... లాఠీఛార్జీ ... తుపాకుల చప్పుడు...దూరంగాపొండి...పొండి... ★

ముఖ్యగమనిక

మా వద్ద F/Cap. Chandler & Price Treadle వకటి మంచి కండిషన్‌లో విక్రయమునకు వున్నది వలయం వారు రు 8000/-ల్కు వైబడి ఆఫర్ పంపినయడల యెవరి ఆఫర్ హెచ్చుగ వచ్చునో వారికి భాయపర్చబడును.

వివరములకు:

శ్రీరామా ప్రింటింగు వర్క్సు

54, నారాయణ ముదలిపిళ్ళి
సుడరాసు—1.